# కొబ్బరిచెట్లకు వచ్చే తెగుళ్లు, నివారణలు

నెల్లూరుజిల్లాలో కొబ్బరిచెట్లు, వరి చేల గట్లపైన, తోటలుగా విరివిగా వేస్తున్నారు. ప్రతిసంవత్సరము కొబ్బరితోటలు ఎక్కువవుతున్నాయి. కొబ్బరి చెట్లలోని ప్రతి భాగము ఏదో ఒక రూపములో మనకు ఉపయోగపడుతుంది. అందుకనే దీనిని కల్పవృక్షమంటాము.

కొబ్బరిచెట్లకు ఎరువులు వేసి, తేమ వుడునట్లు నీరుపెడితే మంచి దిగుబడి పొందవచ్చు. దానికితోడు సస్యరక్షణ చేపట్టిన యెడల అధిక దిగుబడి పొందవచ్చు. కనుక సస్యరక్షణ వివరములు తెలుసుకొందాం.

### కొమ్ము పురుగు

పురుగుమోమును, మోము ప్రక్కన ఉండు ఆకులను కొట్టి తినివేయును. మోములోనుండు మెత్తటి పదార్థమును తినివేయును. అందువల్ల మోము ఎండిపోవును. ఆ తర్వాత చెట్టు ఎండిపోవును మోమువద్ద పురుగు విసర్జిత పదార్థమును బాగుగా గమనించవచ్చును.

నివారణ: పశువుల ఎరువు దిబ్బలలో దీని లార్వాదశ వృద్ధిచెందును కనుక ఎరువుదిబ్బలమీద గమాక్సిన్ 10 శాతము బాగుగాచల్లి ఈ పురుగును నివారించవలెను. మోమువద్ద గమాక్సిన్ 10శాతము లేక సెవిన్ 10 శాతమును ఇసుకతో సమపాళ్ళలో కలిపి పోసిన ఈ పురుగును నివారించవచ్చును. ఈ పురుగు ఆశించిన చోట కొక్కెముల సహాయముతో పురుగును బయటకుతీసి చంపాలి.

### ఎఱ్ఱముక్కు పురుగు

ఈ పురుగు లార్వాదశ మోముక్రింద మెత్తటి పదార్థమును రంధ్రమువేసి తిని

**శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం**
(జిల్లాసస్యరక్షణాధికారి.)

వేయును. అందుచే మోము ఎండిపోయి మొక్క చనిపోవును మొదలులోనికి రంధ్రము చేయునపుడు అపొడిని బయటకు నెట్టివేయును. అచట ఒక విధమైన ద్రవము స్రవించును దీనినిబట్టి ఈ పురుగును తెలుసుకొనవలెను.

నివారణ: కొక్కెముల సహాయముతో ఈ పురుగునుతీసి చంపాలి ఆ రంధ్రమునకు తారుగాని, సున్నముగాని పూయాలి. మోముక్రింద మెత్తటి పదార్థములోనికి ఆ రంధ్రము వేసినచోట పైరోథాక్స్ 'ఇ' అను మందును ఒకలీటరుగాని 1½ లీటరుగాని ఎక్కించవలెను. గమాక్సిన్ 10 శాతము లేక సెవిన్ 10 శాతమును ఇసుకలో సమపాళ్ళలోకలిపి మోము చుట్టు చల్లవలెను పైరిథ్రిమం 50% ఇ. సి. ఒక లీటరు లేక పైపిరోనిల్ బుటాక్సైడ్ 10% ఒక లీటరు 100 లీటర్ల నీటిలో కలిపి స్ప్రేచేయవలెను. లేక గమాక్సిన్ 50 శాతము లేక సెవిన్ 50 శాతమును ఒక పౌన్సు 1½ గాలన్ల నీటిలో కలిపి మోము చుట్టూ స్ప్రే చేయవలెను.

### ఆకు తుట్టు పురుగు

ఈ పురుగు లార్వాదశ అనగా గొంగళి పురుగు ఆకుల క్రిందిభాగమున ఉండి ఆకులను గీకి పచ్చటి పదార్థమునంతటిని తిని వేయును. ఆకులు ఎండిపోవును. దిగుబడి తగ్గిపోవును.

నివారణ: డి డి టి 50 శాతము లేక గమాక్సిన్ 50 శాతము ఒకపౌన్సు 1½ గాలన్ల నీటిలో కలిపి స్ప్రే చేసి నివారించవచ్చును. ఎండ్రిన్ 20 శాతముగాని లేక ఎండొసల్ఫాన్ 35% గాని ఒక పౌన్సు 3 గాలన్ల నీటిలో కలిపి స్ప్రే చేసి నివారించవచ్చును. ఈ కీటక పురుగును అన్ని దశలలోను ప్రకృతిలోగల పురుగులు చంపి తినివేయును.

1. గుబ్బళ్లు(బ్రెకోగ్రామ నివానిసెల్సి)

—తరువాత 10 వ పేజీలో

# ఇదీ భారతం!

ఊరు అంటుకొన్నది-
సందేహంలేదు;
ఇంతసేపూ లోలోపల రాజుకొన్నదేమో,
ఒక్కసారి-
ఆకాశాన్ని మింగేయాలన్నంతకసిగా
పొగలు కమ్ముకొస్తున్నాయి.
నక్షత్రాల్ని మసిచెయ్యాలన్నట్టు
మంటలు మింటికి నాలుకలు చాస్తున్నాయి
ఏడ్పులు పెడబొబ్బలు గుండెలు
బ్రద్దలు చేస్తున్నాయి.
నామతిమండ! సందేహం దేనికి?
ఊరు తగలబడి పోతుంది.
అయితే-
ఈ చిటపటమంటల్లో బొట్లుబొట్లుపడ్తూనే
నిశ్చనిశ్చంటూ చెవ గీ పెడుతున్నారు!
ఎవరీ మరానా మనుషులు?
పిచ్చెక్కిన కుక్కల్లా ఒకర్నొకరు
పీక్కొంటూ,
అంగలార్చుతూ, సొంగకార్చుతూ,
దిక్కుతోచక పరుగిడుతున్నారు,
నిప్పుతొక్కిన కోతుల్లా
తెగగెంతలేక చస్తున్నారు.
కొంపతీసి ఈ కొండంతరాగం
తీస్తున్నవాళ్లు
కొంపలంటించినవాళ్ళే కాదుగదా!
ఇప్పుడైనా ఈ చల్లుతున్నది
నీళ్ళేనా? పెట్రోలు కాదుగదా!
మరీ బాగుంది-
ఈ దీపిమంటల వెలుగుల్లో
చిందులేసుకొంటూ
చలిగా చుకొంటూ, సరసాలాడుకొంటూ
ఏమీ పట్టనట్టు,
'ఆనందోబ్రహ్మ' అంటూన్నట్టు,
'రామరాజుపై నీలిమిందువు'లవుతూన్నట్టు
హాయిగా గోలీలాడుతున్నారు,
ఎవరబ్బా ఈ వీరకిశోరావతారాలు?
ఓహో! భారతాంత పౌర బిరావతాలా?
శభాష్!
అయ్యో!
ఏమిటి నేచేస్తున్నది?
ఈ గుంటనక్కల ఊళ్లోంచి
కన్నీటికథలే మరిచిపొయ్యింది
ఎంత చనిపోయింది నాబుద్ధి!
ఇంకోక్షణంలో
ఈ ముసురుకొస్తూన్న పొగలూ, సెగలూ
ఊపిరాడని గుటిసెల్ని బుగ్గిచేసెయ్యవూ?
పాపం!

**కోణార్క**

పగలంతాకార్చిన చెమటకుముప్పై
ఒకేఒక్క పలితం నిద్రలో
బొట్టాటా కూరుకుపోయిన నిర్భాగ్యులు,
కటిక దీకటి విషపుకాటుకతో
పుట్టినమూన్నాళ్ళకే చూపుకర్చిన
కపోతులు
పిల్లా-జెల్లా, గొడ్డుగోదా
బ్రతికెటూ అర్ధంగాకపోగా
చావుసంగతి గుర్తించలేక
మసిగావట్లిందేనా?
ఈ కథ పరమార్థం ఇదేనా?
ఐనా-
అసలు సందేహం ఉండనేఉంది
ఊరెందుకు తగలబడినట్టు?
ఏడ్చినట్టుంది ఈప్రశ్న-
ఊరంతా బుగ్గిఅయినప్పుడు
తగలడ కేం చస్తు దని! -

---

# మనిషిచేసిన బొమ్మ

నాగుండెలో
ఎర్రటి ఎండను సృష్టిస్తూ
వృక్షవాడు
వసంతాన్నమథిస్తున్నాడు!
నా కండలు తిని
ఆకలితీర్చుకొన్న రాబందులు
నా ఆకలి కేకలు విని
అపహాస్యం చేస్తున్నాయి!
నారక్తం తాగి
దాహం తీర్చుకొన్న రాక్షసులు
దాహంతో తపిస్తున్న
నా గొంతుకలో
కాగుతున్న ఎర్రటి లావా
ద్రవాన్ని పోస్తున్నారు!
నా గుడిసెను ఆక్రమించి
ఈ వ్యవస్థ నన్ను
మండేఎండలో, ఎడారిమధ్య
అగ్నిగుండంలో నిలబెడుతోంది!
నేను కల్పయుగం మాయాబజార్లో
అమ్ముడవుతున్న
అబల ప్రతిరూపాన్ని!
దరల దావానలంలో
దగ్ధమైపోతున్న
మధ్యతరగతి మనిషి ప్రతిబింబాన్ని!

**పాయసం సుబ్రహ్మణ్యం**

దొరుకని న్యాయం అడగలేనివాణ్ణి!
కనుకనే
ఈ నరమం చేసిన గుడ్డివాణ్ణి!
నేను మనిషినికాను
'మనిషి' అన్నవాడు మనిషి!
మరి మనసున్న నేనెవర్ని?
మనిషి చేసిన బొమ్మను!

---

# పొలాలకు జలాలు రైతులకు హలాలూ

## మొదట్లో పంచవర్ష ప్రణాళికల్లో

పొలాలకు జలాలూ, గ్రామాలకు కరెంటు దీపాలూ కల్పించడానికి ప్రయత్నం జరిగింది.

## ఐదవ పంచవర్ష ప్రణాళికలో

సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు ప్రాముఖ్యం పెరిగింది.
బలహీన వర్గాలవారికి కొన్ని కనీస సౌకర్యాల్ని కల్పించే చర్యలు తీసుకోవడంవల్ల నాలుగవ ప్రణాళికకన్న ఐదవ ప్రణాళికలో సాంఘిక సంక్షేమ రంగానికి హెచ్చు కేటాయింపులు జరిగాయి.
ఐదవ ప్రణాళిక మొత్తం కేటాయింపులో 23 శాతం సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకు కేటాయించారు.


సమాచార, పౌర సంబంధశాఖ, హైదరాబాదు.

DIP 215/C 3/Advt 175.

D 20

# వ్యవసాయంకోసం విశ్వసనీయమైన మోటర్లు

BROWN BOVERI



- వోల్టేజి మార్పులను తట్టుకొను నిమిత్తం ప్రత్యేకంగా డిజైను చేయబడినవి.
- క్షణమాత్రం ఓవర్‌లోడ్ తట్టుకొనే శక్తిగలది.
- 3 హెచ్.పి., 5 హెచ్.పి., 7.5 హెచ్.పి. మరియు 10 హెచ్.పి. తయారుగా దొరకును.

డిస్ట్రిబ్యూటర్లు :
లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

అథరైజ్డ్ స్టాకిస్టు :

**జె. రామక్రిష్ణయ్య & కం.**
న్యూ టాకీస్‌కి ఎదురుగా, నెల్లూరు

